Awareness Programme on Mobile Banking in Dravidian University



ద్రావిడ విశ్వవిద్యాలయంలో మెబైల్ బ్యాంకింగ్ అవగాహనా సదస్సు

ద్రావిడ విశ్వవిద్యాలయంలో మెబైల్ బ్యాంకింగ్ అవగాహనా సదస్సు ద్రవిడ విశ్వవిద్యాలయ ఉపాద్యక్షులు 29-11-2016 ఉదయం 11.00 గం. ప్రారంబించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులను రెండు గ్రూపులుగా చేసి వీరికి మెబైల్ బ్యాంకింగ్ లో స్కాలర్ షిప్ లపై అవగాహన కల్పించారు. ఉపాధక్షులు మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీల వలన భవిశ్యత్తులో కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ద్రవిడ విశ్వవిద్యాలయ రెక్టార్, ఆచార్య జి.బాలసుబ్రమణ్యాం, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతి రావు ఎబిసి పెల్ ఫేర్ ఆఫిసర్ పై. సుబ్రమణ్యాం, హాస్టల్ పెల్ ఫేర్ ఆఫీసర్ కె. శివశంకర్ మరియు టి. ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. డీన్ అకడమిక్ అఫైర్ ఆచార్య యస్. పెంచలయ్య ఈ సందర్బంగా ఎఇర్ టెల్ కంపెనీ వారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు అవగాహన కల్గించారు. అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Airtel ప్రతినిధి, Airtel Money సౌకర్యం ద్వారా ద్రవ్య రహిత చెల్లింపులు ఎలా సాధ్యమో వివరించారు. స్మార్ట్ ఫోన్ లేకపోయినప్పటికీ Airtel ఫోన్ ద్వారా *400# కు డయల్ చెయ్యటం ద్వారా ఈ సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపారు. దీని ద్వారా జరిగిన చెల్లింపులకు 5%. రాయితీ కూడా ఉంటుందని తెలిపారు. ఇది ఎంతో సురక్షితమైనదని, ఇంకా ఏమైనా సందేహాలుంటే 400కు డయల్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. నగదు రహిత లావాదేవీలు మరింత ఎక్కువగా జరగవలసిన అవసరం ఉందని, ఈ మార్పులో విద్యార్థులు ముందుండాలని, ఉపకులపతి ఆచార్య ఇ. సత్యనారాయణ గారు ఈ సందర్భంగా తెలియజేశారు. భాషాభవన్ లోని సెమినార్ హాల్ లో రెండు విడతలుగా జరిగిన ఈ అవగాహనా కార్యక్రమానికి దాదాపు 500 మంది విద్యార్థులు హాజరై, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

— దీక్షిత్, సహాయాధ్యాపకులు, ఆంగ్లశాఖ, DU.